

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
పోలవరం(రంపచోడవరం)జిల్లా

ఆదివారం,25 జనవరి 2026 8 పేజీలు


## అధికారం అంటే
# అండగా నిలవడమే





## చిన్నారి కుటుంబానికి మంత్రి సుభాష్ 'అభయహస్తం'!

- ఘటన జరిగిన కొద్ది గంటల్లోనే బాధితుల చెంతకు మంత్రి తండ్రి..
- లక్ష రూపాయల నగదు సాయం !
- తన నియోజకవర్గాన్ని 'సొంత కుటుంబం'గా భావించిన నేత..
  ఆపదలో అండగా నిలిచిన వాసంశెట్టి వంశం !

(ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో – ప్రత్యేక కథనం):

రామచంద్రపురం నియోజకవర్గ గడ్డపై ఏఇంట కష్టం వచ్చినా..అదితన ఇంటి కష్టంగా భావించే గొప్ప మనసు రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌ది. పి.గన్నవరం మండలం జి.పెదపూడి ప్రాథమిక పాఠశాలలో రెండో తరగతి చదువుతున్న చిట్టితల్లి జాహ్నవి ప్రమాదవ శాత్తు మృతి చెందడం ఆ కుటుంబాన్ని ఎంతగా కలచివేసిందో, అంతకంటే మిన్నగా మంత్రిని తల్లడిల్లేలా చేసింది.

**వార్త తెలిసిన వెంటనే కదిలిన 'మానవత్వం'!..** ఈ విషాదవార్త తెలిసినప్పుడు మంత్రిసుభాష్ అమరావతిలో ఉన్నప్పటికీ, ఆయన ఆలోచనలన్నీ ఆ నిరుపేద కుటుంబం

- తరువాయి 2లో..

## చిన్నారుల చెంతకు చేరిన 'కలెక్టర్'..

### అప్యాయతతో పలకరింపు!

- 'స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర'లో ఇంచార్జ్ కలెక్టర్ అపూర్వ భరత్ సందడి
- అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ.. చిన్నారులతో ముచ్చటించిన వైనం





**కాకినాడ,మేజర్‌న్యూస్ :** పరిపాలన అంటే కేవలం ఫైళ్లపై సంతకాలు చేయడం మాత్రమేకాదు.. క్షేత్రస్థాయిలో ప్రజల కష్టసుఖాలను తెలుసుకోవడం, భవిష్యత్ తరాలైన చిన్నారుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపడమే అసలైన బాధ్యత అని కాకినాడజిల్లా ఇంచార్జ్ కలెక్టర్ అపూర్వ భరత్ నిరూపించారు. శనివారం జిల్లా వ్యాప్తంగా సాగుతున్న 'స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర'కార్యక్రమంలో భాగంగా ఆయన రమణయ్యపేటలోని ఇందిరా కాలనీలో పర్యటించారు.

**ర్యాలీలో ఉత్సాహం.. అంగన్‌వాడీలో ఆప్యాయత**

కార్యక్రమంలో భాగంగా స్థానికులతో

- తరువాయి 2లో..

## ఆడబిడ్డల రక్షణ,విద్యా వికాసమే ధ్యేయం

బాలికా సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మంత్రి దుర్గేష్ పిలుపు




**నిడదవోలు,మేజర్‌న్యూస్ :** సమాజంలో బాలికల సంరక్షణ,వారి చదువు, ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కందులదుర్గేష్ పిలుపునిచ్చారు. శనివారం నిడదవోలులోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన 'జాతీయ బాలికా దినోత్సవ' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. బాల బాలికల విషయంలో సమాజ దృక్పథంలో మార్పు రావాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు.

- తరువాయి 2లో..

## తిమ్మాపురంలో
# అక్రమ కట్టడం








- కొంతమంది అధికారులకు లంచాల పండుగ!
- అక్రమ కట్టడాలకు 'రెగ్యులరైజేషన్' రక్షణ కవచమా?
- కట్ ఆఫ్ డేట్ దాటినా ఆగని స్లాబులు..
- అధికారుల అండతోనే అక్రమ దందా !

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :

చట్టం తన పని తాను చేసుకుపోతుందో లేదో తెలియదుకానీ, అక్రమార్కులు మాత్రం తమ పనితాము యధేచ్ఛగా కానిచ్చేస్తున్నారు. కాకినాడరూరల్ తిమ్మాపురం పంచాయతీలో చట్టంనిద్రపోతుంటే,అక్రమ నిర్మాణాలు మాత్రం ఆకాశాన్ని తాకుతున్నాయి. బిల్డింగ్ రెగ్యులరైజేషన్ స్కీమ్అనే ముసుగులో జరుగుతున్న ఈ అక్రమ దందా ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. "నిబంధనలు సామాన్యుడికే..

- తరువాయి 2లో..

# పీఎం స్వనిధి 2.0 పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**– గొల్లప్రోలు బిజెపి అధ్యక్షులు చిట్టా మధు**



**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పిఎం స్వనిధి 2.0 పథకాన్ని అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి గొల్లప్రోలు బిజెపి అధ్యక్షుడు చిట్టా మధు కోరారు. పిఠాపురం నియోజకవర్గం పిఠాపురం పట్టణం, గొల్లప్రోలు పట్టణంలో గల వీధి చిరు వ్యాపారులు అభివృద్ధి కొరకే నరేంద్రమోదీ స్వనిధి పథకం ప్రవేశపెట్టారని అన్నారు. పిఎం స్వనిధి 2.0.పథకం 2030 వరకు పొడగించడం జరిగిందని, వీధి వ్యాపారులు ఆత్మ భారత్ నిధి,స్వనిధి పథకాల ద్వారా ఎటువంటి పూచీకత్తు లేకుండా, మొదటి విడతగా రూ.10,000, రెండవ విడతగా, రూ. 20000, మూడవ విడతగా రూ. 50, 000, సక్రమంగా చెల్లిస్తే,7% వడ్డీ రాయితీ ఆన్లైన్ స్కానర్ ద్వారా ట్రాన్సాక్షన్ చేస్తే, నెలకు100రూ క్యాష్ బ్యాక్ అందించడం జరుగుతుందన్నారు. యుఎల్ బి సర్టిఫికెట్ ఐడి కార్డు కలిగిన అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ కూడా ఈ సేవ కేంద్రంలో గాని, ప్రభుత్వ కార్యాలయంలో గాని, ఆన్లైన్ స్వనిధి పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ పథకాన్ని ప్రవేశపెట్టిన మన ప్రధాని నరేంద్రమోదీకి ధన్యవాదాలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేస్తున్నామన్నారు.

# చిన్నారుల చెంతకు చేరిన 'కలెక్టర్'..

మొదటిపేజి తరువాయి

కలిసి ఇందిరా కాలనీ అంగన్‌వాడీ కేంద్రంవరకు నిర్వహించిన ర్యాలీలో ఇంచార్జ్ కలెక్టర్ స్వయంగా పాల్గొన్నారు. అనంతరం అంగన్?వాడీ కేంద్రాన్ని సందర్శించిన ఆయన, అక్కడ ఒక అధికారిలా కాకుండా, పిల్లల పట్ల ఎంతో వాత్సల్యం చూపే పెద్దన్నలా మారిపోయారు. చిన్నారులతో సరదాగా ముచ్చటించి వారిలో ఉత్సాహాన్ని నింపారు.

**మెనూపై ఆరా.. నాణ్యతే ముఖ్యం...**చిన్నారులకు అందిస్తున్న అల్పాహారం, భోజనం నాణ్యత విషయంలో అపూర్వ భరత్ రాజీలేని విధంగా వ్యవహరించారు.

**-మెనూపరిశీలన:** ప్రతిరోజూ పిల్లలకు ఏయే పదార్థాలు పెడుతున్నారో రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

**స్టాక్ వెరిఫికేషన్:** అందుబాటులో ఉన్న బియ్యం, పప్పులు,ఇతర సరుకుల నిల్వలను స్వయంగా చూశారు.

**పరిశుభ్రతకు ప్రాధాన్యం:** చిన్నారుల ఆరోగ్యానికి ప్రాణాధారమైన టాయి లెట్స్‌ను పరిశీలించి, పరిశుభ్రత విషయంలో సిబ్బందికి కీలక సూచనలు చేశారు.

**సామాజిక బాధ్యతగా 'స్వచ్ఛాంధ్ర'..**

అనంతరం అక్కడి అధికారులు, సిబ్బందితో కలిసి ఆయన స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేశారు. పరిసరాల పరిశుభ్రత అనేది ఒక అలవాటుగా మారాలని, అప్పుడే ఆరోగ్యవం తమైన సమాజాన్ని నిర్మించగలమని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాకినాడ రూరల్ ఎంపీడీవో పి.సతీష్, డిప్యూటీ ఎంపీడీవో ఎం.శ్రీరామ్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎండీ అబ్దుల్ మతిన్, డీఈ డి.శ్రీనివాసరావు, అంగన్‌వాడీ టీచర్ కె.విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఒక జిల్లా అత్యున్నత స్థాయి అధికారి క్షేత్రస్థాయికి వచ్చి తమ క్షేమ సమాచారాలు అడగడంతో ఇందిరా కాలనీ వాసులు, అంగన్‌వాడీ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# ఆడబిడ్డల రక్షణ, విద్యా వికాసమే ధ్యేయం

మొదటిపేజి తరువాయి

ఆడపిల్లలను కాపాడుకోవడమే కాకుండా, వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దే బాధ్యత తల్లిదండ్రులు, గురువులు మరియు సమాజంపై ఉందన్నారు.

ఆడపిల్లలను అక్రమ రవాణా (చైల్డ్ ట్రాఫికింగ్), లైంగిక వేధింపుల నుండి కాపాడాల్సిన అవసరం ఉందని వివరించారు.

వారి హక్కుల పరిరక్షణలో తల్లిదండ్రులు, అధికారులు, రాజకీయ నాయకులు అందరూ భాగస్వాములే అని పేర్కొన్నారు.భ్రూణ హత్యలుఅరికట్టేందుకు ప్రభుత్వం కఠిన నిబంధనలు అమలు చేస్తోందని, లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని ఈ క్రమంలో స్కానింగ్ సెంటర్లపై ప్రభుత్వం నిరంతరం నిఘా ఉంచుతుందన్నారు. బాలికలను సురక్షిత వాతావరణంలో పెంచుతామని, వారి భవిష్యత్తుకు భరోసా ఇస్తామని ఈ సందర్భంగా అందరూ ప్రతిజ్ఞ చేయాలని మంత్రి దుర్గేష్ కోరారు.

ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థినులు, ఐసీడీఎస్ అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# తిమ్మాపురంలో అక్రమ కట్టడం

మొదటిపేజి తరువాయి

అక్రమార్కుడికి కాదు" అన్నట్లుగా ఉంది అక్కడి పరిస్థితి. అధికారుల కళ్లముందే అక్రమం వికటాట్టహాసం చేస్తున్నా, 'మామూళ్ల' మత్తులో ఉన్న యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక ఉన్న అసలు రహస్యమేమిటి?

**నోటీసులను బేఖాతరు చేస్తూ అక్రమ నిర్మాణం!**

విలియమ్స్ ఐటిఐ ప్రాంగణం గోడ కానుకొని సాగుతున్న ఈ అక్రమ నిర్మాణంపై జనవరి 5వ తేదీన స్థానిక పంచాయతీ కార్యదర్శి క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. అనుమతులు లేకుండా నాలుగో అంతస్తుకు పిల్లర్లు వేస్తుండడాన్ని గుర్తించిన అధికారులు,ఆ నిర్మాణాన్ని తక్షణమే తొలగించాలని ఆదేశిస్తూ అక్రమ నిర్మాణ నోటీస్ నంబర్ 9ను యజమానికి జారీ చేశారు.అయితే, అధికారులంటే అక్రమార్కులకు ఏమాత్రం లెక్కలేకుండా పోయింది. నోటీసు అందినప్పటికీ, చట్టాన్ని ధిక్కరిస్తూ మరీ 2026 జనవరిలో స్లాబ్ నిర్మాణం చేపట్టడం చూస్తుంటే వ్యవస్థలను వీరు ఎంతగా మేనేజ్ చేస్తున్నారో అర్థమవుతోంది.

**విశ్లేషణాత్మక కథనం – నిబంధనల తుంగలో తొక్కడం!**

**1. కట్ ఆఫ్ డేట్ ఉల్లంఘన:**

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆగస్టు నాటికే కట్ ఆఫ్ డేట్ ముగిసినట్లు స్పష్టమవుతోంది. ఆ గడువు లోపు పనులు పూర్తయిన వాటికే క్రమబద్ధీకరణ వర్తిస్తుంది. కానీ, ఇక్కడ నోటీసులు ఇచ్చాక కూడా 2026 జనవరిలో స్లాబ్ వేయడం దుర్మార్గమైన చర్య.

**2. డీవియేషన్స్ – వెక్కిరిస్తున్న ఇంజనీరింగ్ ప్రమాణాలు:**

అసలు సదరు భవనానికి అనుమతి ఇచ్చిన ప్లాన్ ఏంటి? అక్కడ జరుగుతున్న నిర్మాణం ఏంటి? క్షేత్రస్థాయిలో అంతా డీవియేషన్ల మయమే. సెట్ బ్యాక్స్ వదిలే ప్రసక్తే లేదు, అనుమతి పొందిన అంతస్తుల కంటే అదనంగా నిర్మాణాలు సాగుతున్నాయి.

**చట్టం ఏం చెబుతోంది?**

హైకోర్టు ఆదేశాలు మరియు ఏపీ పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం ఈ క్రింది సెక్షన్లు వర్తిస్తాయి:

– ఏపీపీఆర్ యాక్ట్ 1994 సెక్షన్ 124 : అనుమతి లేకుండా లేదా ప్లాన్‌కు విరుద్ధంగా భవనాన్ని నిర్మిస్తే, దానిని తొలగించే అధికారం గ్రామ పంచాయతీకి ఉంటుంది.

– ఏపీపీఆర్ యాక్ట్ 1994 సెక్షన్ 139 & 140 : నిబంధనల ఉల్లంఘన జరిగినప్పుడు తక్షణమే పనులు నిలిపివేయడానికి మరియు అక్రమ నిర్మాణాలను కూల్చివేసేందుకు ఈ సెక్షన్లు అధికారులకు విస్తృత అధికారాలను కల్పిస్తున్నాయి.

– ఏపీ గ్రామపంచాయతీ బిల్డింగ్ రూల్స్ 2017 & 2020 : ఈ రూల్స్ ప్రకారం, షోకాజ్ నోటీసు ఇచ్చి 15 రోజుల గడువు ముగిసిన తర్వాత కూడా యజమాని సరైన వివరణ ఇవ్వకపోయినా లేదా నిర్మాణం కొనసాగించినా, ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండానే పంచాయతీ యంత్రాంగం కూల్చివేత చర్యలు చేపట్టవచ్చు.

– డిమాండ్ : చట్టాన్ని ధిక్కరించినందుకు సదరు యజమానికి గతంలో ఇచ్చిన ప్లాన్లను తక్షణమే రద్దు చేయాలి. మొత్తం బిల్డింగ్‌ను అక్రమ కట్టడంగా ప్రకటించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**3. అధికారులకు 'లంచాల పండుగ':**

నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకోవడం కాకుండా, నిర్మాణం ఆగకుండా చూడటంలో అధికారులు విఫలమయ్యారు. పంచాయతీ కార్యాలయం నుంచి ఉన్నతాధికారుల వరకు ఈ 'అక్రమ ఆదాయం' వాటాలు వెళ్తున్నాయా?అనుమానాలు స్థానికుల్లో బలంగా వినిపిస్తున్నాయి.

**కూల్చివేతే ఏకైక పరిష్కారం!**

తప్పు చేస్తే బుల్డోజర్లు దిగుతాయనే సంకేతం అక్రమార్కులకు అందాలి. తిమ్మాపురం గ్రామపంచాయతీ పరిధిలోని మారుతి నగర్ విలియమ్స్ ఐటిఐ వద్ద సాగుతున్న ఈ అక్రమ కట్టడాన్ని నిలుపుదల చేసి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న భాగాలను తక్షణమే కూల్చివేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అక్రమాలపై ఫిర్యాదు చేయండి: మీ ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న అక్రమ కట్టడాల సమాచారాన్ని మావాట్సాప్ నంబర్: 9032209779కు పంపండి. ప్రజా పక్షాన పోరాడుదాం!

# అధికారం అంటే అండగా నిలవడమే

మొదటిపేజి తరువాయి

చుట్టూనే తిరిగాయి.రాజకీయం అంటే కేవలం పాలన కాదు, ఆపదలో ఉన్న బిడ్డలకు అండగా నిలవడమే అని నమ్మే ఆయన.. నిమిషం కూడా ఆలస్యం చేయలేదు. వెంటనే తన తండ్రి, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యంకి ఫోన్ చేసి,"నాన్న..ఆతల్లిదండ్రులు పుట్టెడు దుఃఖంలో ఉన్నారు, వెంటనే వెళ్ళి వారికి మనోధైర్యాన్ని ఇచ్చి,లక్షరూపాయల ఆర్థిక సాయం అందించండి" అని కోరారు.

**ఉరుకులు పరుగుల మీద.. చెంతకు చేరిన పెద్దదిక్కు!**

మంత్రి ఆదేశమే తడవుగా, వాసంశెట్టి సత్యం వయసును సైతం లెక్కచేయకుండా, ఉరుకులు పరుగుల మీద బాధిత కుటుంబం వద్దకు చేరుకున్నారు. కూటమి నాయకులతో కలిసి వెళ్ళిన ఆయన, బాధితులను పరామర్శించిన తీరు అక్కడ ఉన్న ప్రతి ఒక్కరినీ కదిలించింది.

– తక్షణ భరోసా: సంఘటన జరిగిన కొన్ని గంటల్లోనే లక్ష రూపాయల నగదును అందజేసి, ఆ కుటుంబానికి కొండంత అండగా నిలిచారు.

– కొండంత అండగా.."బిడ్డను తిరిగి ఇవ్వలేం కానీ,మీ వెనుక మీ మంత్రి సుభాష్ గారు,మా కుటుంబం ఉన్నాయనే ధైర్యం ఇవ్వడానికే ఇక్కడికి వచ్చాం" అని ఆ తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు.

**ప్రజల మనిషి.. మన మంత్రి సుభాష్!**

ఎంత ఎదిగినా ఒదిగి ఉండే నిరాడంబరత, ప్రజల కష్టమే తన కష్టంగా భావించే తత్వం మంత్రి సుభాష్‌ని ఒక 'నాయకుడి' కంటే మిన్నగా ఒక 'కుటుంబ సభ్యుడి'గా నిలబెట్టాయి. తండ్రి సత్యం దశాబ్దాలుగా చేస్తున్న సేవా యజ్ఞాన్ని, మంత్రి సుభాష్ నేడు మరింత వేగంగా ముందుకు తీసుకెళ్తున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నేతలు నామన రాంబాబు, గనిశెట్టి నాగలక్ష్మి, గుత్తుల సాయి తదితరులు మంత్రి మరియు సత్యం మానవీయ దృక్పథానికి నీరాజనాలు అర్పించారు. ఒక పేద కుటుంబం కష్టంలో ఉన్నప్పుడు ఇంత వేగంగా స్పందించడం వాసంశెట్టి కుటుంబానికే సాధ్యమని గ్రామస్థులు కొనియాడుతున్నారు.

# స్వర్గీయ బొబ్బిలి పులి తాండ్రపాపారాయుడు 269వ వర్ధంతి

**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోటలో తాండ్రపాపారాయుడు విగ్రహం వద్ద స్వర్గీయ బొబ్బిలి పులి తాండ్రపాపారాయుడు 269వ వర్ధంతి సందర్భంగా బ్రహ్మనాయుడు వెలమయుత సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆధపురెడ్డి శ్రీనివాసరావు బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. వృద్ధులకి మహిళలకి దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ దుప్పట్ల కార్యక్రమంలో డోనర్ ఆధపరెడ్డి నాగమణి కృష్ణారావు ఎందుకు ఈ తాండ్రపాపారాయుడు గురించి చెప్పుకుంటున్నాం అంటే పూర్వం 1777శతాబ్దంలో మొదలై 1778 జనవరి 24 తారీకు రాత్రి తాండ్రపాపారాయుడు విజయనగరం మహారాజు విజయరామరాజుని చంపడం జరిగింది.

బొబ్బిలి రంగారావు చేసిన అమోఘమైన వీర పోరాటం వల్ల కొంతవరకు బొబ్బిలి సురక్షితంగా బొబ్బిలి వీరులు పేర్లు చాలా గొప్పగా ఉన్నాయన్న మాట. బుస్సీ దొరగారు విజయనగరం మహారాజు అయిన విజయరామరాజు కుటిల కుయత్నం వల్ల బొబ్బిలి యుద్ధం జరిగింది. ఆ యుద్ధంలో వెంగళ రాయుడు, రంగా రాయుడు వీరమరణం పొందారు. యుద్ధం ఎందుకు జరిగిందంటే బొబ్బిలి ప్రాంతవాసుల్ని కప్పం కట్టమనడం వల్ల పేద ప్రజలపై పడుతుందని బొబ్బిలి వారు స్వతంత్ర రాజులమని ఆ కప్పాన్న వెంగళ రాయుడు, రంగారాయుడు,తాండ్రపాపారాయుడు వ్యతిరేకరించారు. ఈ వ్యతిరేకరించడం వల్ల యుద్ధము జరిగింది. అప్పుడు బుస్సి ఫ్రెంచ్ సైన్యం విజయనగరం మహారాజు విజయరామరాజు తన సైన్యాన్ని బొబ్బిలి కోట మీదకి మళ్ళించారు. వెంగళ రాయుడు విరోచితంగా పోరాటం చేసి వీరమరణం పొందారు. వెంగళ రాయుడు రంగారాయుడు తర్వాత కోటలో ఉన్న చాలా మంది స్త్రీలు ఆత్మ బలిదానం చేసుకున్నారు. వారంతా ఆత్మబలిదానం చేసుకున్న విషయం వెంగళ రాయుడు, రంగారాయుడు చనిపోయిన దృశ్యం తాండ్రపాపారాయుడు తెలుసుకొని రాజా నుంచి హుటాహుటిన బయలుదేరి వారు ఇది తెలుసుకున్న తాండ్రపాపారాయుడు రాజా మించి బయలుదేరి వచ్చి నిద్రిస్తున్న విజయరామరాజుని లేపి కత్తితో మూడుసార్లు పొడవడం జరిగింది. ఆ తర్వాత తాండ్రపాపారాయుడు అక్కడి నుంచి కనపడకపోవడం వలన 1778 జనవరి 24న వర్ధంతి కార్యక్రమం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఎవరంటే ధర్మవరపు శివన్నారాయణ, బొందలకు వెంకటరమణ, గేదెలు సత్తిబాబు, మాచవరపు వెంకట సురేషు, ఆదపురెడ్డి శ్రీహరి, తదితరు నాయకులు పాల్గొన్నారు.

# చదరంగం పోటీలల్లో ప్రథమ బహుమతి సాధించిన 'ఆదిత్య' విద్యార్థినులు




**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక సాంబమూర్తినగర్‌లో గల ఆదిత్య మహిళ డిగ్రీ & పి.జి కళాశాల విద్యార్థినీలు నన్నయ యూనివర్శిటి వారు నిర్వహించిన ఇంటర్ కాలేజియట్ చదరంగం పోటీలలో అత్యధిక పాయింట్లు సాధించి చక్కని ప్రతిభను కనబరచిన ప్రథమ బహుమతి సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలియజేసారు. ఈ సందర్భంగా ఆదిత్య పి.జి. మరియు డిగ్రీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా. బి.ఇ.వి.ఎల్. నాయుడు మాట్లాడుతూ చదరంగం ప్రతి విద్యార్థి నేర్చుకోవాలని, మెదడుకు మంచి వ్యాయమం అని, ఆదిత్య విద్యాసంస్థలు క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తారని అన్నారు. గెలిపొందిన విద్యార్థినులను అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ మహిళలు ఏ రంగంలోనైనా విజయం సాధిస్తారని చాలా దృఢంగా ఉంటారని, చదరంగం మీ ఏకాగ్రత మరియు వ్యూహాత్మక పరాక్రమాన్ని మెరుగుపరచుకోవడంలో సహాయపడుతుంది. ఆరోగ్యకరమైన పోటీతత్వాన్ని పెంపొందించుకునేలా వారికి శిక్షణ ఇవ్వాలని, ఈ విజయం కళాశాలలోని మిగతా విద్యార్థినిలకు ఆదర్శప్రాయంగా ఉంటుందని తెలిపారు. క్రీడాలలో విద్యార్థినీలు రాణిస్తే గొప్ప అవకాశాలు ఉన్నాయని అన్నారు. చదరంగంలో ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థినీలు ఐ.తనూజ, వి.త్రీపురశ్రీ, కె.హిమబిందు, కె.జయశ్రీ, పి.వైష్ణవి దేవి, విద్యార్థినీలను కళాశాల ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్ మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తితో ఆడి తమ కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని, ఆటను ప్రతిష్టాత్మకంగా తీసుకుని, చదరంగం వంటి క్రీడాలలో పాల్గొని ఆదిత్య మహిళా డిగ్రీ & పి.జి కళాశాల విద్యార్థిని విజయం సాధించడం గర్వించదగ్గ విషయం అని తెలిపారు. ఈ సందర్భంగా గెలిచిన విద్యార్థినులకు నేతృత్వం వహించిన వ్యాయమ ఉపాధ్యాయురాలు ఎన్.సత్యవతి మరియు గెలిపొందిన విద్యార్థినీలను కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ, వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్ మరియు కళాశాల అధ్యాపకులు అభినందించారు.

# అక్షయ్ సేవా సంస్థ ఆర్థిక సహాయం



రావులపాలెం,మేజర్‌న్యూస్ : అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదకు ఆర్థిక సహాయం అందజేసింది అక్షయ సేవా సంస్థ. రావులపాలెం గ్రామానికి చెందిన కంచర్ల సత్యనారాయణకు హార్ట్ స్ట్రోక్ రావడం వల్ల హార్ట్ సర్జరీ చేయించుకున్నారు. ఐదు నెలల తర్వాత ఆపరేషన్ దగ్గర ఇన్ఫెక్షన్ సోకి మళ్లీ సర్జరీ చేయించుకున్నారు. ఆరు నెలలు బెడ్ రెస్ట్ తీసుకుంటూ మందులు వాడాలని డాక్టర్లు చెప్పారు. ఈయనకి పిల్లలు లేరు. బాధితుడు ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రం కారణంగా అక్షయ సేవా సంస్థను సహాయం కోరగా సంస్థ నుంచి 10,000 రూపాయలు సంస్థ సభ్యులు చేతుల మీదుగా అందజేయడం జరిగింది. దీనికి సహకరించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు బాధితుడు.



## శనివారం ఘనంగా శ్రీ సత్యదేవుని ప్రాకార సేవ

**అన్నవరం, మేజర్ న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో శనివారం కావడంతో ఘనంగా శ్రీ స్వామివారి ప్రాకార సేవ నిర్వహించారు. ముందుగా అర్చకులు సత్యదేవుని అనంతలక్ష్మి అమ్మవారీ ఉత్సవ మూర్తులను వివిధ రకాల పుష్పాలతో అలంకరించి తిరుచ్చి వాహనంపై ఆగావించి వేద పండితుల మంత్రోచ్ఛరణ భక్తుల నామస్మరణతో మంగళ వాయిద్యాల నడుమ ఆలయం చుట్టూ ముమ్మారు ప్రదక్షిణ గావించారు. ఈ ప్రాకార సేవ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఏఈఓ దామోర కృష్ణారావు, ఆలయ సూపర్డెంట్లు మరియు దేవస్థానం సిబ్బంది, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజానికి కృషి చేద్దాం






**- స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి**
**- కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీదేవి**

**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** ప్లాస్టిక్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని, స్వర్ణాంధ్ర స్వచంద్ర కార్యక్రమ లక్ష్యానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. రామచంద్రపురం పట్టణంలోని శ్రీ రాజీవ్ గాంధీ పురపాలక సంఘ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ స్వచ్ఛత అనేది ఒక్కరోజు కార్యక్రమం కాదని అది ప్రతి పౌరుడి నిత్య బాధ్యత అని పేర్కొన్నారు. పాఠశాల స్థాయిలోనే పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తే, భవిష్యత్‌లో ఆరోగ్యకరమైన సమాజం రూపుదిద్దుకుంటుందని అన్నారు. స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు స్వచ్ఛ ఆంధ్రే పునాది అని స్పష్టం చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి మాట్లాడుతూ పాఠశాలలు పరిశుభ్రంగా ఉంటే విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆరోగ్య చైతన్యం పెరుగుతుందన్నారు. మున్సిపాలిటీ పరిధి లో స్వచ్ఛత కార్యక్రమాలను మరింత విస్తృతంగా అమలు చేస్తామని తెలిపారు. ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన పార్టీ ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ లు పాల్గొని మాట్లాడుతూ స్వచ్ఛత - ఆరోగ్యం - అభివృద్ధి పరస్పరంగా అనుసంధానమై ఉన్నాయని, ప్రజల ంతా భాగస్వాములైతేనే స్వచ్ఛ ఆంధ్ర సాకారం అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.కే.పి.పి. ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ మేడిశెట్టి సూర్యనారాయణ, ఏఎంసీ డైరెక్టర్ నారపురెడ్డి బలరాం, గరికపాటి సూర్యనారాయణ, కోమరిన వీర్రాజు, కంచుమర్తి బాబురావు, అల్లం శ్రీనివాస్, జాస్తి విజయలక్ష్మి, బళ్ల లక్ష్మి, దొమ్మలపాటి విజయలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుక



రావులపాలెం, మేజర్ న్యూస్ : జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో శనివారం ఘనంగా నిర్వహించారు. గోపాలపురంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో రెవెన్యూ అధికారుల చే నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆర్టీసీ డిపో స్టేషన్ మాస్టర్ గురవయ్య నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు అనేది మానవుని యొక్క ప్రాథమిక హక్కు అని, ఆ హక్కును చక్కగా వినియోగించుకొని భారతదేశాన్ని అభివృద్ధి పదంలో నడిపేలా చేసిన ఓటర్ ఘనుడని, అటువంటి గనులను మనం సత్కరించుకోవలసిన ఆవశ్యకత ఉందని కొనియాడుతూ ఇద్దరు సీనియర్ ఓటర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు టి.శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, ప్రసన్న, పంచాయతీ కార్యదర్శి పట్టాభి రామయ్య, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ మేళాలో 8 మంది ఎంపిక



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో వారం వారం నిర్వహించే జాబ్ మేళాలో భాగంగా శనివారం రామచంద్రపురంలో నిర్వహించిన 34వ జాబ్ మేళాలో ఉపాధి మరియు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన జాబ్ మేళాలో 8 మంది వివిధ కంపెనీలకు ఎంపికయ్యారు. రాయల్ ఎన్ఫీల్డ్ కంపెనీకు నలుగురు, అపోలో టైర్స్ కంపెనీకి నలుగురు ఎంపికైనారు. ఈ కంపెనీ ప్రతినిధి కిషోర్ సమక్షంలో ఎంపికలు జరిగాయి. ఎంపికైన వాళ్ళందరూ సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం, ఉపాధి ప్రాజెక్టు డైరెక్టర్ రామ్ కుమార్, కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు కృతజ్ఞతలు తెలియజేసారు.

## ఆదివాసి ఇంటి నిర్మాణానికి జేకేసిటీ ట్రస్ట్ చైర్మన్ నిర్మాణ సామాగ్రి వితరణ




చింతూరు, మేజర్ న్యూస్: చింతూరు మండలంలోని రామన్నపాలెం గ్రామానికి చెందిన ఆదివాసి గిరిజన కుటుంబానికి ఇంటి నిర్మాణ సామాగ్రిని ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెకెసి ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ పైపులు, సిమెంట్ రేకులను శనివారం అందజేశారు. నిరుపేద కుటుంబం అయినా సోడే వీరయ్యకు ఆర్థికంగా ఇబ్బందుల కారణంగా ఇల్లు నిర్మించుకునేందుకు వీలు పడకపోవడంతో జెకెసిటీ ట్రస్ట్ చైర్మన్ కు తనకు ఇంటి నిర్మాణానికి సహకరించాలని అభ్యర్థించడం జరిగింది. దానికి ఆయన వెంటనే స్పందించి ఇంటి నిర్మాణానికి కావలసిన సామాగ్రిని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెకెసిటీ ట్రస్ట్ సభ్యులు జాన్ సుందర్, అజీజ్, వినోద్, టిడిపి నాయకులు శీలం తమ్మయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యుడు పసుపులేటి సాల్మన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ అర్జీలు తప్పుడు నివేదికలతో మూసివేత

– ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు ఆరోపణ



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** పిజిఆర్ఎస్ అర్జీలకు తప్పుడు నివేదికలతో అధికారులు మూసివేస్తున్నారని, తప్పుడు నివేదికలతో సమస్యలు పరిష్కరించకుండానే అర్జీని మూసివేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల స్థాయి కార్యాలయం నుండి ఐటీడీఏ, జిల్లా కలెక్టర్ కార్యాలయాల వరకు నిర్వహిస్తున్న పిజిఆర?స్ కార్యక్రమాలలో 90శాతం సమస్యలు పరిష్కరించకుండానే సంబంధిత అధికారులు సమస్యలను పరిష్కరించినట్లు తప్పుడు నివేదికలతో అర్జీలు మూసివేస్తున్నారని ఆదివాసి సంక్షేమ పరిస్థితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను ఆరోపించారు. శనివారం రంపచోడవరం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యంగా పోలీస్, రెవిన్యూ, పంచాయితీ, హెల్త్, మైనింగ్ డిపార్ట్మెంట్లలో ఈ నిర్లక్ష్యం ఎక్కువగా ఉందని ఆయన తెలియజేశారు. పలు ఉదాహరణలుతో మాట్లాడుతూ రంపచోడవరం మండలం దిరిసినపల్లి గ్రామానికి చెందిన బల్లెం గంగాభవానీ కుటుంబాన్ని నవంబర్ 19వ తేదీన వెలివేసిన సంఘటనపై బాధితులు ఇప్పటివరకు సుమారు 6 సార్లు ఐటీడీఏ, జిల్లా కలెక్టర్ పీజేఆర్ఎస్‌లో దరఖాస్తు చేసుకున్నప్పటికీ సంబంధిత పోలీసు దర్యాప్తు అధికారులు వెలివేసిన వీడియోలు వంటి ఆధారాలు చూసికూడా తప్పుడు నివేదికలు తయారుచేసి ఎటువంటి గ్రామ వెలివేత జరగలేదని జిల్లా ఎస్పీకి రిపోర్ట్ పెట్టి దీనిపై వచ్చే తదుపరి అర్జీలు స్వీకరించవలసిన అవసరం లేదంటూ రిపోర్ట్ ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ఆయన పోలీస్ అధికారులను ప్రశ్నించారు. రంపచోడవరం మండలం నర్సాపురం, గంగవరం మండలం ఓజుబంద గ్రామాల్లో నిర్వహిస్తున్న నల్లరాయి క్వారీల వలన ప్రజల తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని పంట పొలాలు నష్టపోతున్నాయని, ఇల్లు బీటలు వారుతున్నాయని నెలలు తరబడి పిజిఆర్ఎస్ లలో అర్జీలు పెడుతున్నప్పటికీ ఉన్నతాధికారులు సిఫార్సు మేరకు సంబంధిత మైనింగ్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరపకుండా సమస్యను తప్పుదోవ పట్టిస్తూ ఎటువంటి సమస్య లేదంటూ తప్పుడు నివేదికలు ఇస్తూ మైనింగ్ మాఫియా కు కొమ్ముకాస్తున్నారని ఆయన మండిపడ్డారు. న్యాయస్థానాలు, మరియు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు అక్రమ కట్టడాలు తొలగించాలని జారీచేసిన ఉత్తర్వులు ప్రకారం అన్ని ప్రాంతాలలో అక్రమ కట్టడాలు తొలగించాలని రెవిన్యూ, పంచాయితీ కార్యాలయంలో అనేకమార్లు అర్జీలు పెట్టుకుంటున్న ఉపయోగం లేదని, ఐటీడీఏ మరియు జిల్లా కలెక్టర్ పిజిఆర్ఎస్‌లో కూడా ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ అక్రమ కట్టడాలు గుర్తించి కూడా అక్రమార్కులు కొమ్ముకాస్తూ సంవత్సరం తరబడి కూల్చివేత ప్రోసెస్ లో ఉందంటూ తప్పుడు నివేదికలు ఇస్తూ ఎక్కడ కూడా అక్రమ కట్టడాలు కూల్చకుండా పిజిఆర్ ఆర్జీలను దరఖాస్తులు మూసి వేస్తున్నారు. రెవెన్యూ పంచాయతీ అధికారుల నిర్లక్ష్య ధోరణి నశించాలని దీనిపై ఐటిడిఏ ప్రాజెక్టు అధికారులు, సబ్ కలెక్టర్లు, జిల్లా కలెక్టర్లు ఎందుకు మౌనం వహిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. సరైన వైద్యం అందక ఏజెన్సీలో మాతా శిశు మరణాలు సంభవిస్తా ఉంటే వీటిపై ఆధారాలతో సహా పిజిఆర్ఎస్ లో బాధితులు అర్జీలు పెట్టుకున్నప్పటికీ పెట్టిన అర్జలకు నేటికీ స్థితిగతులు లేవని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. సమస్యలు పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు కాబట్టే జాతీయ ఎస్టీ కమిషన్ నుండి, మానవ హక్కుల కమిషన్ల నుండి, లోకాయుక్తల నుండి ఉన్నత అధికారులకు నోటీసులు అందుతున్నాయని, శాఖలో కిందిస్థాయి అధికారులు సరిగ్గా పని చేయకపోవడం వలన ఉన్నతాధికారులు ఈ నోటీసులకు సమాధానాలు చెప్పాల్సి వస్తుందని, ఇప్పటికైనా ఉన్నత అధికారులు మేల్కొని గ్రీవెన్స్ అర్జీలకు క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. గ్రీవెన్స్ ఆర్జీలపై నిర్లక్ష్యం వహిస్తున్న సంబంధిత అధికారులపై, వారిపై ఎటువంటి చర్యలు తీసుకోని ఉన్నతాధికారులపై త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రికి ఆధారాలతో సహా ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. కింద స్థాయి అధికారులు సరిగ్గా పనిచేయకపోతే ప్రభుత్వానికి, జాతీయ వివిధ కమీషన్ ల నుండి వచ్చే నోటీసులకు, కోర్టు నుండి వచ్చే నోటీసులకు ఉన్నతాధికారులే బాధ్యత వహించక తప్పదని ఆయన హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు చోడి ప్రదీప్ కుమార్ దొర, పీట ప్రసాద్, కంగాల అబ్బాయి దొర, బల్లెం గంగాభవాని, కారు అరుణకుమారి, బొరగ గంగరాజు దొర, పోడియం అరుణకుమారి, చోడి దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

# మోటార్ వాహన యాక్ట్‌ను ఉల్లంఘించిన వాహనదారులకు జరిమానా



రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మోటార్ వాహన యాక్ట్ ఉల్లంగించిన వాహనదారులకు జరిమానా విధించినట్లు జడ్డింగి ఎస్సై చినబాబు తెలిపారు. శనివారం జడ్డంగి చెక్‌పోస్ట్ వద్ద వాహన తనిఖీలు నిర్వహించి వాహన మోటారు వాహన చట్టాన్ని ఉల్లంఘించిన వాహనదారులను గుర్తించి, వారిపై తగిన ఎంవీ చలాన్లు విధించడం జరిగిందని ఎస్సై తెలిపారు. విధించిన చలాన్లకు సంబంధించిన జరిమానా మొత్తాన్ని ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిన వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా వాహనదారులు చెల్లించడమైనదన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడంతో పాటు రోడ్డు భద్రతను మరింత బలోపేతం చేయడం జరిగిందని ఎస్సై చిన్నబాబు పేర్కొన్నారు.

# బాలికలపై భవిష్యత్‌పై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ




రంపచోడవరం, మేజర్ న్యూస్ : బాలికల భవిష్యత్తుకు కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయిలో భరోసా కల్పిస్తుందని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి అన్నారు. రంపచోడవరంలో శనివారం మండల విద్యాశాఖాధికారి నరసింహ రావు అధ్యక్షతన జాతీయ బాలికల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ భవిష్యత్తులో బాలికలే అన్ని రంగాల్లో దూసుకు పోతారన్నారు. వారికి ఇప్పటికే కూటమి సర్కార్ మంచి విలువలతో విద్య విధానాలు, ఆత్మరక్షణకు కరాటే వంటి నైపుణ్య ములు కల్పించి చైతన్యం చేస్తున్నట్లు పేర్కొన్నారు. సమాజంలో బాలికల ఎలా ఉండాలో వారి యొక్క హక్కులుపై చైతన్యం చేశారు. విద్య, భద్రత హక్కులతో పాటూ మంచి జీవనశైలిపై క్షుణ్ణంగా వివరించారు. మంచిగా చదువుకుంటూ ఉజ్వల భవిష్యత్తు సాదించుకోవాలని సూచించారు. దానికి గాను ప్రభుత్వం అందించే సహాయ సహకారాలు అందిపుచ్చు కోవాలని పేర్కొన్నారు. సమాన హక్కులు సమాన అవకాశాలు ఉండేలా ప్రభుత్వం చేస్తుందన్నారు. దానికి తన వంతుగా చేసే సహాయ చర్యల్లో ముందుంటానని పేర్కొన్నారు. అలాగే బాలికలతో ఐటీడీఏ పివో స్మరణ్ రాజ్ తో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు గొర్లె సునీత, రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ సుభాని, మండల పార్టీ అధ్యక్షులు పెంటపాటి అనంత మోహన్, ఎఎంసి వైస్ చైర్మన్ సలాది బాపిరాజు, అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు అడబాల బాపిరాజు, నియోజకవర్గం ఎస్టీ విభాగం అధ్యక్షులు పండా చెల్లన్న దొర, క్లస్టర్ ఇంచార్జి కారం సింహాచలం, జనసేన ప్రతినిధి పాపోలు శ్రీనివాసరావు, రంపచోడవరం సర్పంచ్ మంగా బొజ్జయ్య, సిద్ధా వెంకన్న దొర, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చోటు, షరీఫ్,మాజీ సర్పంచ్ నిరంజనీ దేవి, రమణ, సూరిబాబు, గణపతి, మండల విద్యాశాఖాధికారి నరసింహరావు, ఎంపీడీఓలు బీవీవీ ప్రసాద్, ఎస్.సాల్మన్ రాజ్, కిషోర్, ఐసిడిఎస్ సిడిపివో శాంతకుమారి, సూపర్ వైజర్లు రవళి, చంద్రమ్మ, వెలుగు ఏపీఎం శ్రీరాములు, పలు ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆత్రేయపురంలో 'స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర'



**ఆత్రేయపురం, మేజర్‌న్యూస్ :** "జీరో–గ్యాప్ శానిటేషన్ ఆంధ్ర" థీమ్‌తో స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని శనివారం ఆత్రేయపురం బస్టాండ్ ఆవరణ యందు ఎంపిడిఓ బి.కె.ఎస్.ఎస్. వెంకట రామన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సురక్షితమైన, సమగ్ర పారిశుధ్య సదుపాయాలు ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తీసుకురావడం, గౌరవప్రదమైన మరియు యాంత్రిక పారిశుధ్య పనులను ప్రోత్సహించడం, అసురక్షిత పారిశుధ్య పద్ధతులను పూర్తిగా నిర్మూలించడంతో పాటు ప్రజారోగ్య ఫలితాలను మెరుగుపరచడం ప్రధాన లక్ష్యాలుగా నిర్ణయించబడినట్లు తెలిపారు. అనంతరం "స్వచ్ఛ ఆంద్ర – స్వర్ణ ఆంధ్ర" ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమములో డిప్యూటి యంపిడఓలు, పి.వి.ఆర్.కె.రాజు, కె.రమేష్ బాబు, సూపర్నెంట్ వి.రామ స్వరూప్, కార్యదర్శి ఆర్.వి.వి. ఎస్.ప్రసాద్, గ్రామ సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## గొల్లపల్లిని పరామర్శించిన మాజీ మంత్రి చెల్లుబోయిన



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** ఇటీవల గుండె శస్త్రచికిత్స చేయించుకుని, రావులపాలెం స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజోలు నియోజకవర్గ ఇన్–ఛార్జ్ గొల్లపల్లి సూర్యారావును శనివారం మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా సూర్యారావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న వేణు, ఆయన త్వరగా పూర్తి ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. పార్టీ శ్రేణులు మరియు అభిమానులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఆయన ఆరోగ్య స్థితి నిలకడగా ఉందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఆయన త్వరలోనే ప్రజా క్షేత్రంలోకి అడుగుపెట్టి, నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటారని ఆశిస్తున్నాం అని అన్నారు.

## అంగన్వాడీలో ఆయాల పాత్ర కీలకం

– సిడిపిఓ క్రాంతి కుమారి



**అడ్డతీగల, మేజర్ న్యూస్ :** అంగన్వాడి సెంటర్లకు వచ్చే ప్రతి చిన్నారిని ఆటపాటలతో విద్యా బోధనలతో శారీరకంగా, మానసికంగా వారికి చేయూతను అందించడంలో ఆయాల పాత్ర కీలకంగా ఉంటుందని అడ్డతీగల ఐసిడిఎస్ సిడిపిఓ క్రాంతి కుమారీ అన్నారు. శనివారం మండలంలోని రాయిపల్లి సెక్టార్ పరిధిలో పదవీ విరమణ పొందిన అంగన్వాడీ హెల్పర్లు వెదురు నగరం జి.లక్ష్మి ఊట్లపాలెం కాసులమ్మ డి.రామవరం లలిత కుమారి దాకోడులను ఘనంగా సన్మానించి సత్కరించారు. అనంతరం వారికి నూతన వస్త్రాలు అందజేశారు. అడ్డతీగల ఐసిడిఎస్ పరిధిలో ఎన్నో ఏళ్లుగా విశేష సేవలందించి పదవి విరమణ పొందుతున్న వీరికి దేవుడు జీవితాంతం ఆరోగ్యం ప్రసాదించాలని అంగన్వాడి టీచర్లు సిబ్బంది ఆకాంక్షించారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ యాక్సిడెంట్లపై రోటరీ సదస్సులో సమీక్షించాలి





**– చిక్కం రామచంద్రరావు**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ సమావేశం స్థానిక ఎస్.ఎం.ఎస్. రోటరీ సర్వీస్ సెంటర్‌లో క్లబ్ అధ్యక్షులు డాక్టర్ టీ.వీ. గోపీనాథ్ అధ్యక్షతన జరిగింది. గోల్డెన్ జూబ్లీ క్లబ్‌కు చెందిన సీనియర్ సభ్యులు ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్మెంట్ విశ్రాంత అధికారి చిక్కం రామచంద్రరావుకు అతి ప్రతిష్టాత్మకమైన కామధేను అవార్డు స్వీకరించిన సందర్భంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రోటరీ ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ ఎస్.వి.ఎస్.రావు, అసిస్టెంట్ గవర్నర్ అప్పసాని కృష్ణకుమారి చేతుల మీదుగా సన్మానించారు. ఈ సందర్భంగా చిక్కం రామచంద్రరావు మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ యాక్సిడెంట్ల ద్వారా వేలాదిమంది మృత్యువాత పడుతున్నారని వారిని రక్షించేందుకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రత్యేక ప్రాజెక్టును రూపొందించడం జరిగిందని దానిని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో సమీక్షించి అమలు చేయడానికి రోటరీ వంటి అంతర్జాతీయ వేదికపై ఈ విషయాన్ని తీసుకెళ్లాల్సిందిగా డాక్టర్ ఎస్.వి.ఎస్. రావును కోరారు. త్వరలో కాకినాడలో జరగనున్న రోటరీ డిస్ట్రిక్ట్ కాన్ఫరెన్స్ లో ఈ అంశాన్ని సమీక్షించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ యాక్సిడెంట్‌లో మనుషులతో పాటు మూగజీవాలైన పశు పక్ష్యాదులు కూడా మృత్యువాత పడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచంలో పోలియో వంటి మహమ్మారి వ్యాధి ని నివారించేందుకు అంతర్జాతీయ రోటరీ చేసిన కృషి ఫలితంగా నేడు పోలియో రహిత ప్రపంచంగా ఆవిష్కరించబడిందని చిక్కాల గుర్తు చేస్తూ అదేవిధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ యాక్సిడెంట్ల నివారణలోను రోటరీ ప్రత్యేక దృష్టి పెట్టాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. సామాజిక సేవా కార్యక్రమాలలో రోటరీ వంటి అంతర్జాతీయ సంస్థ ఎన్నో కార్యక్రమాలు చేపడుతోందని అదే విధంగా ప్రపంచ మానవాళిని రక్షించే ఈ బృహత్ కార్యక్రమానికి చేయూతనం దించాల్సిందిగా చిక్కం విజ్ఞప్తి చేశారు. ఇదే వేదికపై క్లబ్ అధ్యక్షులు డాక్టర్ టీవీ గోపీనాథ్ చేయూత సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఎం.రవి కుమార్ సంయుక్తంగా స్పాన్సర్ చేసిన సేవా కార్యక్రమాన్ని కూడా డాక్టర్ రావు లాంఛనంగా ప్రారంభించి సుమారు 30 వేల రూపాయలు విలువచేసే 25 మంది పిల్లలకు పౌష్టిక ఆహార కిట్లను లను అందజేశారు. వివాహ దినోత్సవ జరుపుకున్న క్లబ్ సీనియర్ సభ్యులు డాక్టర్ పరశురామ్‌ను సత్కరించారు. కార్యక్రమంలో రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ కార్యదర్శి డాక్టర్ సానా ప్రవీణ్, కోశాధికారి ఉదయ్ చక్రవర్తి, రోటరీ బ్లడ్ బ్యాంక్ కార్యదర్శి నల్లమిల్లి మాచారెడ్డి, ఎమ్.రవీంద్రనాథ్ రెడ్డి, జీకే శ్రీనివాస్, చిరంజీవి రెడ్డి, ఉమామహేశ్వరరావు, సాంబశివరావు, ప్రెసిడెంట్ ఎలెక్ట్ చందు, గొడవర్తి సత్యమూర్తి, వై.శ్రీనివాసరావు తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఆర్డీఓ కార్యాలయంలో సాసా (ఎస్.ఎ.ఎస్.ఎ) కార్యక్రమం



పెద్దాపురం,మేజర్‌న్యూస్ : పెద్దాపురం రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో శనివారం సాసా (ఎస్.ఎ.ఎస్.ఎ) కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సాసా కార్యక్రమంలో భాగంగా ఆర్డీఓ కె.శ్రీరమణి కార్యాలయ పరిసరాలు, రికార్డు గదులను పరిశీలించి రికార్డు రూములను శుభ్రంగా ఉంచాలని, సూచించడం జరిగింది. అలాగే రికార్డు రూమ్ శుభ్రపరచడం, కార్యాలయ పరిసరాలు శుభ్రపరచడం పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కార్యాలయం ఏఓ మాధవరావు, డిటిలు ఎం.వి.వి.భానుకుమార్, పద్మావతి, సత్యనారాయణ, ఆనంద్, ప్రకాష్, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్షేమ బోర్డు కోసం ఎలక్ట్రిషన్ డే నుంచి ఉద్యమిస్తాం



పెద్దాపురం, మేజర్ న్యూస్ : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఎలక్ట్రిషియన్ డే రోజు నుండి నల్ల బ్యాడ్జిలతో ఉద్యమాన్ని ప్రారంభిస్తామని, ప్రైవేటు ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు చింతల సత్యనారాయణ తెలిపారు. శనివారం యాసలపు సూర్యారావు భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో చింతల సత్యనారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు ఆపివేసిందని, ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి రాగానే వాటిని పునరుద్ధరిస్తామని తెలిపిందని, సంక్రాంతికి పథకాలు ప్రారంభిస్తామని, కార్మిక శాఖమంత్రి తెలిపారని, కాని ఇంకా కాలయాపన చేస్తున్నారని, సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ బోర్డు కోసం రాష్ట్రవ్యాప్తంగా పోరాడాలని, నిర్ణయించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడిశెట్టి గంగ, విష్ణు, ఇస్మాయిల్, దుర్గాప్రసాద్, సుధాకర్, జోకా సూర్యనారాయణ, భూసారి శ్రీను, ఇబ్రహీం, చంటి, రాంబాబు, దుర్గాప్రసాద్, భాష, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అర్థికాభివృద్ధికి ప్రభుత్వ సహాయం

**– ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి**



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** గిరిజన ప్రాంతంలో వందన్ వికాస కేంద్రాల సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దపీట వేయడం జరిగిందని రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి పేర్కొన్నారు. శనివారం మారేడుమిల్లి గ్రామంలోని మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో వందన్ వికాస కేంద్రాల సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా జాఫ్రా ప్రాసెసింగ్ మిషన్లు పంపిణీ కార్యక్రమానికి రంపచోడవరం శాసనసభ్యులు మిరియాల శిరీష దేవి, ఐటీడిఏ ఏపీవో జనరల్ డి ఎన్ వి రమణ ముఖ్య అతిథులుగా హాజరైయ్యారీ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ పోలవరం జిల్లా పరిధిలో గిరిజన రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా గిరిజనుల అభ్యుదయానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో కృషి చేస్తున్నాయన్నారు. మారేడుమిల్లి మండలంలోని జిఎంవలస, కుట్రవాడ గ్రామాలకు సంబంధించిన సుమారు 600 మంది జాఫ్రా సాగు చేసుకుంటున్న గిరిజన రైతులకు జాఫ్రా ప్రాసెసింగ్ చేయుటకు సుమారు ఐదు లక్షల 60 రూపాయల వ్యయంతో రెండు మిషన్లు గిరిజన రైతులకు పంపిణీ చేయడం చాలా సంతోషకరమని విషయమని ఆమె అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా రైతుల కొరకు వివిధ రకాలైన పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని ఆమె అన్నారు. గిరిజన రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఒక్కొక్క రైతుకు సంవత్సరంలో 20,000 రూపాయలు రైతుల ఎకౌంట్లో ప్రభుత్వం జమ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ బోర్డు డైరెక్టర్ షేక్ సుభానీ, ఎంపీపీ సార్ల లత, జడ్పీటిసి గొర్లె బాలాజీ బాబు, సర్పంచ్ కొండ జాకోబ్, వెలుగు ఏపిడి దేగలయ్య, సిడిపిఓ శాంతి కుమారి, ఎంపీడీవో రవి కిషోర్, డిపిఎం దుర్గాప్రసాద్, ఏపీఎం జి.కిషోర్, స్థానిక నాయకులు అప్పాజీ, శేషు పాల్గొన్నారు.

## భావి భారత పౌరులను గంజాయి నుండి కాపాడుకోవాలి



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** నేటి విద్యార్థులే రేపటి దేశ పౌరులు కానీ గంజాయి వంటి మత్తు పదార్థాలు విద్యార్థుల ఆరోగ్యం, చదువు, అందమైన భవిష్యత్తును అంధకారం చేస్తున్నాయని రంపచోడవరం ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ ఎం.రుక్మాంగడయ్య అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ డిడి కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ రూపొందించిన "భావి భారత పౌరులను గంజాయి మహమ్మారి నుండి కాపాడుకుందాం" అనే కరపత్రాలు యూటిఎఫ్ పోలవరం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా డిడి మాట్లాడుతూ పాఠశాలలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం కలిపి బాధ్యత తీసుకుంటేనే ఈ ప్రమాదం అడ్డుకోవచ్చని విద్యార్థుల భవిష్యత్తు కోసం ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటిఎఫ్) చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ పోలవరం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడితూ పోలవరం జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాలలో జూనియర్ కాలేజీల్లో ఈ కరపత్రాలనువిద్యార్థులకు పంచి మత్తు పదార్థాలపై అవగాహన, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, ఆరోగ్యకరమైన భద్రమైన వాతావరణాన్ని పెంపొందించేందుకు యుటిఎఫ్ కృషి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి.విశ్వరాజ్, కె.కృష్ణ, జిల్లా కార్యదర్శులు కె.సూరిబాబు, డి.మహేష్, రంపచోడవరం మండల అధ్యక్షులు సనాతనబాబు, డిడి కార్యాలయం సూపరింటెండెంట్ కిషోర్ కుమార్ పాల్గొన్నారు.

## నేషనల్ చైల్డ్ డేలో పాల్గొన్న డిప్యూటి డిఎం & హెచ్ఓ



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం డివిజన్ పరిధిలోని ఏలేశ్వరంలో జాతీయ బాలికల దినోత్సవ కార్యక్రమం జడ్పి హైస్కూల్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దాపురం డిప్యూటి డిఎం & హెచ్ఓ డా.ప్రశాంతి పాల్గొని మాట్లాడుతూ నేటి తరంలో బాలికలను సంరక్షించుకోవలసిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా. పి.శ్రీకాంత్, సిహెచ్ఓ పి.మాణిక్యకుమారి, హెల్త్ సూపర్‌వైజర్ దైవకృప, ఎంఎల్‌హెచ్‌పి, ఎఎన్ఎం, హెల్త్ అసిస్టెంట్స్, ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని

- **ఆర్డీఓ కార్యాలయంలో ముగ్గుల పోటీలు**
- **పోటిలలో పాల్గొన్న దివ్యాంగురాలును అభింనదించిన ఆర్డీఓ**





**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని పెద్దాపురం నియోజకవర్గం-39, 25వ తేదిన జరుపుకునే జాతీయ ఓటర్ల దినోత్స వం సందర్భంగా ఆర్వో మరియు ఆర్డీఓ కె.శ్రీరమణి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు శనివారం నిర్వహించారు. ఈ పోటీలలో పలువురు మహిళలు పాల్గొని ముగ్గులు వేశారు. ఈ ముగ్గులను ఆర్డీఓ కె.శ్రీరమణి, తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి, ఎలక్షన్ డిటి ఆర్.లక్ష్మీకుమారి లతో కలసి పరిశీలించారు. అనంతరం విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఆర్డీఓ చేతుల మీదుగా అందజేశారు. ఈ ముగ్గుల పోటీలలో ప్రత్యేక ఆకర్షణగా ముగ్గు వేసిన దివ్యాంగురాలును ఆర్డీఓ కె.శ్రీరమణి ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కార్యాలయ డిటిలి ఎం.వి.వి.భాను కుమార్, పద్మావతి, పలువురు రెవెన్యూ సిబ్బంది, పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి తమ లక్ష్యం సాధించే దిశగా అడుగులు వేయాలి

**– జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి.దుర్గారాణి**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్క విద్యార్థి తమ తమ లక్ష్యం సాధించే దిశగా విద్యార్థి దశ నుండి అడుగులు వేయాలని జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి.దుర్గారాణి అన్నారు. జిల్లా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ సిహెచ్ లక్ష్మీ ఆదేశాల మేరకు పిఠాపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ సిహెచ్ ఎస్ కే దుర్గాదేవి ఆధ్వర్యంలో పిఠాపురం స్థానిక డా బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల నందు మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి. దుర్గారాణి మరియు పాఠశాల ప్రిన్సిపల్ సుజాత అధ్యక్షతన జాతీయ బాలిక దినోత్సవ కార్యకమాన్ని ఘనంగా నిర్వహించారు. బాలికలచే బాల్య వివాహ నిషేధిత చట్టం పై డ్రామా( స్కిట్ )మరియు పాటలు, నృత్య ప్రదర్శన చేయించి వారికి అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి. దుర్గారాణి మాట్లాడుతూ… ప్రతి విద్యార్థి కి ఒక లక్ష్యం ఉండాలని, విద్యార్థి లక్ష్యం వైపు తప్ప వ్యామోహల వైపు మరలకూడదని, బాలికలు విద్యార్థి దశ నుంచి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. బాలికను రక్షిద్దాం. బాలికను చదివిద్దాం అనే విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తించుకోవాలని, ముఖ్యంగా తల్లిదండ్రులు బాలలపై ప్రత్యేక శ్రద్ధ కనపరచాలని, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. ఎవరైనా ఆకతాయిలు బాలలను ప్రేమ పేరుతో వేధించిన లేదా లైంగిక వేధింపులకు గురిచేసినా… బాల్య వివాహాలు ఎక్కడైనా జరుగుతున్నట్టు సమాచారం తెలిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా పోలీసు 112 కి ఫోన్ చేసి సమాచారం అదించాలని కోరారు. మండల విద్యాశాఖధికారి జి. శ్యాంబాబు మాట్లాడుతూ… దేశంలో పెరుగుతున్న లింగ వివక్షత, ఆడ శిశు హత్యలు, బాల్య వివాహాలు, మరియు బాలికల విద్యలో వెనుకబాటుతనం వంటి సమస్యలను ఎదుర్కొనేందుకు జనవరి 24న ఈ దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందని, తద్వారా బాలికల పట్ల సమాజంలో సానుకూల దృక్పథాన్ని పెంపొందించడమే ప్రధాన లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో… ఐసిడియస్ సూపర్ వైజర్ కె.ఎస్ అరుణశ్రీ, డా. వరలక్ష్మి, (గైనిక్) మరియు పిఠాపురం కోర్ట్ పానెల్ అడ్వకేట్స్ కె. నూకరాజు, వై వి ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం…

**– ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ సిహెచ్ఎస్ కే.దుర్గాదేవి**

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** బాల్య వివాహాలు చట్టడిచ్చా నేరమని పిఠాపురం ఐసిడిఏ సిడిపిఓ సిహెచ్ఎస్ కే దుర్గాదేవి అన్నారు.పిఠాపురం ఐసిడియస్ ప్రాజెక్ట్ నందు జాతీయ బాలిక దినోత్సవ కార్యకమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అగ్రికల్చర్ ఏడిఏ పి. స్వాతి పాల్గొన్నారు. సిడిపిఓ దుర్గాదేవి మాట్లాడుతూ… దేశంలో పెరుగుతున్న లింగ వివక్ష, ఆడ శిశు హత్యలు, బాల్య వివాహాలు, మరియు బాలికల విద్యలో వెనుకబాటుతనం వంటి సమస్యలను ఎదుర్కొనేందుకు ఈ దినోత్సవాన్ని ప్రవేశపెట్టారని, ప్రతి సంవత్సరం జనవరి 24న ఈ దినోత్సవాన్ని జరుపుకోవడం ద్వారా బాలికల పట్ల సమాజంలో సానుకూల దృక్పథాన్ని పెంపొందించడమే కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు.

అనేక ప్రాంతాల్లో బాలికలు ఇప్పటికీ వివక్ష, నిర్లక్ష్యం మరియు హింసను ఎదుర్కొంటున్నారని, ఈ పరిస్థితిని మార్చేందుకు జాతీయ బాలికా దినోత్సవం ఒక బలమైన సందేశాన్ని ఇస్తుందన్నారు. అమ్మాయికి 18 సంవత్సరాలు నిండకుండా బాల్య వివాహం చేస్తే చట్టపరమైన చర్యలు




తీసుకుంటామని పొక్సో చట్టం ప్రకారం అబ్బాయి మీద చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే 0 నుండి 18 సంవత్సరాల లోపు బాల బాలికలకు ఏవిధమైన సమస్యలు ఎదుకొన్నట్లైతే చైల్డ్ హెల్ప్ లైన్ ఉచిత సర్వీస్ నెంబర్ 1098 లేదా పోలిస్ 112 కి ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు, స్వయం సహాయక బృంద లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కందుకూరి వీరేశలింగం హై స్కూల్ నందు “జాతీయ బాలిక దినోత్సవం”




**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం వారి ఆధ్వర్యంలో శనివారం రాజమహేంద్రవరంలోని శ్రీ కందుకూరి వీరేశలింగం హై స్కూల్ నందు “జాతీయ బాలిక దినోత్సవం” కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి కె. వాసుదేవరావు జాతీయ బాలిక దినోత్సవం యొక్క ప్రాధాన్యత, బాలికల విద్య యొక్క అవసరాన్ని వివరించారు. అలాగే ప్రభుత్వం బాలికల కోసం విద్యా వ్యవస్థలో అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తూ, బాలికలు మంచి విద్యను అభ్యసించి జీవితంలో స్థిరపడేలా ప్రోత్సాహక మాటలు తెలిపారు. విశిష్ట అతిథిగా హాజరైన రాజమహేంద్రవరం అర్బన్ సిడిపిఓ పద్మ నేటి సమాజంలో బాలికల పరిస్థితి, మొబైల్ వాడకం వారి జీవితాలపై చూపిస్తున్న ప్రతికూల ప్రభావాల గురించి వివరించి, బాలికలను జాగ్రత్తగా ఉండాలని సూచించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నుండి హాజరైన న్యాయణజ జగదీష్ మరియు ఉదయ్ గమిని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అందుతున్న ఉచిత న్యాయ సేవలు, బాల్య వివాహ నిరోధక చట్టం మరియు పోక్సో చట్టం అంశాలపై వివరించి బాలికలకు అవగాహన కల్పించారు. క్రాఫ్ట్ జిల్లా కోఆర్డినేటర్ బి. రాజ్ కుమార్ బాలల హక్కులు, బాలికల భద్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఎమ్.వి.ఎమ్. సుబ్రహ్మణ్యం, పాఠశాల సిబ్బంది, జిల్లా బాలల పరిరక్షణ విభాగానికి చెందిన కౌన్సిలర్ అభిషాలోమ్ పాల్గొన్నారు.

## జాతీయ బాలిక దినోత్సవ వేడుకలు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట బ్రౌన్ పేట జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ మరియు స్కూల్ ప్రధానోపాధ్యాయులు రాయుడు విజయ లక్ష్మి అధ్యక్షతన జాతీయ బాలిక దినోత్సవ కార్యకమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులచే బాల్య వివాహలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ, మనవహారం మరియు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖధికారి పి పుల్లయ్య, ఐ సి డి యస్ సూపర్ వైజర్ యన్ ఉమా దేవి, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శ్రీ బి శ్రీనివాసరావు మరియు క్రాఫ్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది బి.లక్ష్మి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖధికారి పి.పుల్లయ్య మాట్లాడుతూ భారతదేశంలో బాలికల హక్కులు, భద్రత మరియు సాధికారతపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో 2008 సంవత్సరంలో కేంద్ర మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ద్వారా జాతీయ బాలికా దినోత్సవం ప్రారంభించబడింది. దేశంలో పెరుగుతున్న లింగ వివక్ష, ఆడ శిశు హత్యలు, బాల్య వివాహాలు, మరియు బాలికల విద్యలో వెనుకబాటుతనం వంటి సమస్యలను ఎదుర్కొనేందుకు ఈ దినోత్సవాన్ని ప్రవేశపెట్టారని తెలియజేసారు.

## ఓటర్స్‌డే ప్రతిజ్ఞ, మోడల్ ఎలక్షన్, ర్యాలీ



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** స్థానిక యార్లగడ్డ అక్కిరాజు మున్సిపల్ హై స్కూల్ నందు ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం ప్రధానో పాధ్యా యుల అధ్యక్షతన సోషల్ టీచర్స్ కాంతి ప్రియ, సూర్యనారా యణ ఆధ్వర్యంలో మాదిరి ఎలక్షన్ ఏర్పాటు చేయడమె నది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమి షనర్ శ్రీవిద్య, స్టాఫ్ పాల్గొని విద్యార్థినీ విద్యార్థులకు ఓటర్స్ డే ప్రతిజ్ఞ , మోడల్ ఎలక్షన్, ర్యాలీ మొదలైనవి జరుపబడినవి. ఈ కార్యక్రమ ంలో టీచర్స్ శేష సాయి, అరుణ, ఏ ఎల్ వి కుమారి, శ్రీవల్లి, రాజవరహాలు తదితరులు పాల్గొన్నారు.

## యుక్త వయసు పిల్లలకు వ్యక్తిగత శుభ్రతపై అవగాహన



**పెరవలి, మేజర్ న్యూస్ :** యుక్త వయసు పిల్లలకు వ్యక్తిగత శుభ్రతపై అవగాహన తప్పనిసరిగా ఉండాలని కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పి.తేజశ్రీ మరియు డాక్టర్ కె.హేమరాజు అన్నారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జనవరి 24వ తేదీ శనివారం కాకరపర్రు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు మరియు కానూరు, పెండ్యాల నందు యుక్త వయసు పిల్లలకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికలకు బాల్య వివాహల వలన వచ్చే దుష్పరినామాల గురించి మరియు వ్యక్తిగత శుభ్రత గురించి, గుడ్ టచ్ మరియు బాడ్ టచ్, ఋతుక్రమములో తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు యుక్త వయసులో తీసుకోవలసిన పోష్టికహారము ప్రాముఖ్యత, మరియు జాగ్రత్తలు అబ్యూస్ గురించి అవగాహన తప్పనిసరి అన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ పి. తేజశ్రీ, డాక్టర్ కె.హేమరాజు, సిహెచ్ఓ. కె.జయమణి, యమ్పి హెచ్ఈఓ.ఏ. రాజమోహన్, హెల్త్ సువర్వీజెర్ కె.వి.నాగేశ్వరావు, ప్రధానోపాధ్యా యులు మరియు స్కూల్ సిబ్బంది వైద్య సిబ్బంది, ఆశాలు మరియు అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యాధుల నిర్మూలనకు పరిశుభ్రతే ముఖ్యం

- పారిశుద్ధ్యాన్ని కాపాడడానికి అందరూ కృషి చేయాలి
- స్వర్ణాంధ్ర, స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు




**కొత్తపేట,మేజర్ న్యూస్ :** పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడంతో ఆరోగ్యవంతంగా జీవించవచ్చుని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు అన్నారు.స్వర్ణ ఆంధ్ర,స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా బండారు శనివారం కొత్తపేట భవానీ కాలనీలో పాల్గొన్నారు. ముందుగా వీధుల్లో స్వయంగా చెత్త ఊడ్చి శుభ్రం చేశారు.అనంతరం స్వచ్ఛత పై అవగాహన కల్పిస్తూ ర్యాలీ చేసి అందరిచేత స్వచ్ఛప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుభ్రమైన తాగునీరు,మంచి ఆహారంతో పాటు మన చుట్టూ ఉన్న పరిసరాలు సైతం పరిశుభ్రంగా ఉంటేనే మన ఆరోగ్యం బాగుంటుందని అన్నారు.మన ఇల్లు శుభ్రంగా ఉంచుకుంటే సరిపోదని పరిసరాలు సైతం శుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు.ఈ మధ్యకాలంలో అనారోగ్యాలు పెరిగాయని వ్యాధుల నుంచి రక్షణ కోసం పరిశుభ్రత అత్యంత ముఖ్యమన్నారు.ప్లాస్టిక్ చెత్త పెరిగిపోయిందని,ప్లాస్టిక్ పర్యావరణానికి ఒక పెనుభూతమని వ్యాఖ్యానించారు.డ్రెయిన్లలో,రోడ్ల మీద చెత్త వేయవద్దన్నారు.కొత్తపేట పంచాయతీని పారిశుధ్యంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.చెత్త నుంచి సంపద సృష్టించాలి అనేదే తమ ప్రభుత్వలక్ష్యమన్నారు.దోమలు నివారణతో వ్యాధులు నివారించవచ్చని తెలిపారు.పారిశుద్ధ్యాన్ని కాపాడడా నికి,ప్లాస్టిక్ నియంత్రణకు అందరూ కృషి చేయాలన్నారు.పరిసరాల పరిశుభ్రత కోసం ప్రతి ఒక్కరు తమ వంతు కృషిగా అంత సమయం కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బూసి జయలక్ష్మి భాస్కరరావు, మండల అధ్యక్షుడు గనిశెట్టి వీరేష్, తెదేపా నాయకులు కంఠంశెట్టి శ్రీనివాస్, ధరణాల రామకృష్ణ, మిద్దె ఆదినారాయణ, తమ్మన సాయిప్రసాద్, ఎంపీడీఓ నరేష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ రథం ప్రారంభించిన ఎమ్మెల్యే రాజప్ప, డిసిసిబి ఛైర్మన్ బాబు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వచ్ఛరథం ద్వారా పెద్దాపురం మండల పరిధిలో 23 గ్రామాలలో పొడిచెత్తను సేకరించుటకు స్వచ్ఛ రథం మంజూరైనట్లు ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణ తెలిపారు. ఈ స్వచ్ఛ రథంను ఎమ్మెల్యే చినరాజప్ప క్యాంప్ కార్యాలయం నందు శనివారం ఎమ్మెల్యే రాజప్ప, డిసిసిబి ఛైర్మన్ రామస్వామి బాబు చేతుల మీదుగా జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి ఎంపిడిఓ జి.వి.శేఖరరెడ్డి, గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి బి.వి.వి.రమణ, డి.సూర్యనారాయణరెడ్డి, ఎం.శ్రీనివాసరావు, ఎన్.కాత్యాయని, ఇ.కళావతి, జి.రమశృతి, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర వాహనాలు ప్రారంభం



సామర్లకోట, మేజర్ న్యూస్ : నియోజకవర్గం పరిధిలో సామర్లకోట మండలం అచ్చంపేట గ్రామంలో ఉన్న స్థానిక శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప వారి క్యాంపు కార్యాలయం వద్ద స్వచ్ఛ ఆంధ్ర వాహనాలను ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప మరియు డిసిసిబి ఛైర్మన్ కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు తుమ్మల రామస్వామి బాబు ప్రారంభించారు. శనివారం సామర్లకోట మండల ప్రజా పరిషత్ అధికారిని కే.హిమామహేశ్వరి మరియు పెద్దాపురం మండల ప్రజా పరిషత్ అధికారి సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం వారు ఏర్పాటు చేసిన స్వచ్ఛ రథాలను ఇరువురు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజప్ప డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల బాబు మాట్లాడుతూ గ్రామాల్లోకి ఈ స్వచ్ఛంధ్ర రధాలు వెళ్లి చెత్త సేకరించి దానికి అనుగుణంగా ఎన్ని కేజీలు చెత్త నిస్తే దానికి డబ్బులు రూపంలో నిత్యావసరకులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం నియోజకవర్గ జనసేన నాయకులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఉండూరు గ్రామ అభివృద్ధికి మరో కీలక ముందడుగు



సామర్లకోట, మేజర్ న్యూస్ : కళ్యాణ మండపం కోసం యర్రంశెట్టి శివ గారి నుంచి 5 లక్షల ఫిక్స్డ్ డిపాజిట్ అందజేశారు.గ్రామానికి చెందిన యువ నాయకుడు యర్రంశెట్టి శివ ముందుండి నిర్వహించగా, బత్సుల జెమి (సొసైటీ ప్రెసిడెంట్), మడగల రాజేష్ పూర్తి సహాయ-- సహకారాలు అందిస్తూ నిర్వాహకులుగా కీలక పాత్ర పోషించారు. సంక్రాంతి సంబరాలు ముగిసి సుమారు వారం రోజులు గడిచిన అనంతరం, గ్రామ అభివృద్ధిపై తన నిబద్ధతను మరోసారి చాటుతూ యర్రంశెట్టి శివ ఉండూరు గ్రామంలో కళ్యాణ మండపం నిర్మాణం కోసం రూ.5,00,000/- (ఐదు లక్షల రూపాయలు) విలువైన ఫిక్స్డ్ డిపాజిట్ ఫామ్‌ను ఎమ్మెల్యే నిమ్మకాయల చిన్న రాజప్పకి మరియు నిమ్మకాయల రంగనాగ్‌కి అధికారికంగా అందజేశారు.

ఈ ఫిక్స్డ్ డిపాజిట్ ద్వారాకళ్యాణ మండప నిర్మాణానికి నిధులు పారదర్శకంగా, భద్రంగా వినియోగించేందుకు చర్యలు తీసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు.గ్రామ సంస్కృతి పరిరక్షణతో పాటు గ్రామాభివృద్ధికి దీర్ఘకాల ప్రయోజనం చేకూర్చేలా యర్రంశెట్టి శివ తీసుకున్న ఈ నిర్ణయం ఉండూరు గ్రామ చరిత్రలో ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని గ్రామ పెద్దలు అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు యర్రంశెట్టి శివ సేవలను ప్రశంసిస్తూ, సహాయ-సహకారాలు అందించినబత్సుల జెమి, మడగల రాజేష్‌ని హృదయపూర్వకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు నీటి సంఘం డిసి కొప్పిరెడ్డి వీరాస్వామి, టీడీపీ పార్టీ ప్రెసిడెంట్ పేపకాయల బుర్రాజు, ఎంపిటిసి సలాది శ్యామల తాతాజీ, జనసేన పార్టీ ప్రెసిడెంట్ కొప్పుల వాసు, సొసైటీ వైస్ ప్రెసిడెంట్ వెన్నపు సత్యనారాయణ, నీటి సంఘం ప్రెసిడెంట్ బత్సుల గంగాధర్, పేపకాయల నాగబాబు, బత్సుల రాజుబాబు, బాలాజీ,

సింగినిడి సన్యాసరావు, మేడిశెట్టి మహేంద్ర, మసిముక్కుల కొండల రావు, మీసాల వెంకటేష్, సింగినిడి బుజ్జి, సూరి తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడలో 'నేషనల్ మెగా హ్యాండ్లూమ్ ఎగ్జిబిషన్' ఏర్పాటుకు కేంద్రం సమ్మతి

- కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ వెల్లడి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రం కాకినాడలో కేంద్ర టెక్స్‌టైల్స్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 'నేషనల్ మెగా హ్యాండ్లూమ్ ఎగ్జిబిషన్' ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సమ్మతించినట్లు కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో చేనేత రంగాన్ని అభివృద్ధి చేయడంతోపాటు, చేనేత ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెటింగ్ సౌకర్యం కల్పించేందుకు కాకినాడలో మెగా హ్యాండ్లూమ్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ గత నెలలో కేంద్ర టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు లేఖ రాయగా సానుకూలంగా స్పందించి సంబంధిత జిల్లా శాఖ అధికారుల నుండి ప్రతిపాదనలు పంపిస్తే 'నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ ప్రోగ్రాం (ఎన్.హెచ్.డి.పి.)' ద్వారా త్వరలోనే కాకినాడలో మెగా హ్యాండ్లూమ్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ వెల్లడించారు. హ్యాండ్లూమ్ ఎగ్జిబిషన్ ఏర్పాటు ద్వారా దేశవ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిన ఉప్పాడ చేనేత రంగానికి జాతీయస్థాయిలో గుర్తింపు గుర్తింపు వస్తుందని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## శృంగార వల్లభ స్వామి వారిని దర్శించుకున్న భక్తులు

- వేదపండితుల ఆధ్వర్యంలో స్వామివార్కి ప్రత్యేక అలంకరణ



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించు కోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్యనిర్వాహణాధికారి వడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.2,14,710/-, అన్నదాన విరాళాల ద్వారా రూ.1,02, 847/-లు, కేశఖండన ద్వారా రూ.5,680/-, తులాభారం ద్వారా రూ.500/- లడ్డూ ప్రసాదాల ద్వారా రూ.23,910/- మొత్తం రూ.3,47, 647/-లు స్వామివారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు. వేద పండితులు ఆధ్వర్యంలో స్వామివారిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది. అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఛైర్మన్ మొయిళ్ళ సంధ్య కృష్ణమూర్తి, ధర్మకర్తలు,వేదపండితులు పెద్దింటి నారాయణాచార్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, ఇతర స్వచ్ఛంద సేవకులు, గ్రామస్థులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ బ్యాంకులు వేధింపులతో వ్యక్తి ఆత్మహత్య



సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట సాయి నగర్‌లో ప్రైవేట్ బ్యాంకు వేధింపులతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సామర్లకోట సాయి నగర్‌కి చెందిన కరణం ఉమామహేశ్వరరావు (44) సామర్లకోట ప్రైవేట్ బ్యాంకులో ఇల్లు తనఖా పెట్టి రుణం తీసుకున్నాడు. ప్రతినెల ఈఎంఐ లేటుగా చెల్లిస్తున్నారంటూ బ్యాంకు సిబ్బంది ఇంటికి వచ్చి తాళం వేయడంతో మనస్థాపన చెందిన ఉమామహేశ్వరరావు ఫ్యానుకు ఉరివేసుకొని మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు కూతుర్లు ఉన్నారు.

# ఏపీపీఎస్సీ రాత పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు



–డిఆర్వో సీతారామ మూర్తి

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్‌కమిషన్ నిర్వహిస్తున్న 17నియామక నోటిఫికేషన్లకు సంబంధించిన ఆఫ్‌లైన్ రాత పరీక్షలు 27.01.2026 ఉదయం నుంచి 31.01.2026 ఉదయం వరకు తూర్పు గోదావరి జిల్లాలోని నాలుగు పరీక్ష కేంద్రాల్లో నిర్వహించనున్న నేపథ్యంలో, పరీక్షలు ప్రశాంతంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు ఇంచార్జి జిల్లా కలెక్టర్ వై.మేఘ స్వరూప్ వారి ఆదేశాల మేరకు సంబంధిత శాఖలకు విధులు కేటాయించారు. ఈమేరకుజిల్లా రెవెన్యూఅధికారి టి.సీతారామమూర్తి అధ్యక్షతన కలెక్టరేట్‌లోని డీఆర్ఓ చాంబర్‌లో సమన్వయశాఖల అధికారులతో శనివారంసమావేశం నిర్వహించి, శాఖలవారీగా తీసుకోవాల్సిన చర్యలపై స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.పోలీసుశాఖ పరీక్ష కేంద్రాలు, రిసెప్షన్ సెంటర్లు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల వద్ద భద్రతతో పాటు ప్రశ్నాపత్రాలు,OMR షీట్ల రవాణాకు బందోబస్తు ఏర్పాటు చేయాలని, స్ట్రాంగ్ రూమ్ వద్ద 24×7 ఆయుధాలతో గార్డులను నియమించాలని ఆదేశించారు.తహసీల్దార్లు (రాజమహేంద్రవరం అర్బన్&రూరల్) పరీక్ష కేంద్రాలు, రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల పరిధిలో సెక్షన్ 144 అమలు చేయాలని సూచించారు. ఏపీఎస్ఆర్టీసీ ద్వారా ఉదయం నుంచి సాయంత్రం వరకు అన్ని బస్ స్టేషన్ల నుంచి పరీక్ష కేంద్రాలకు తరచూ బస్సులు నడపాలని ఆదేశించారు.వైద్య,ఆరోగ్యశాఖ ప్రతి పరీక్షకేంద్రంలో వైద్య సిబ్బందిని, అవసరమైన మందులు, మెడికల్ కిట్లు, ORS ప్యాకెట్లతో నియమించాలని తెలిపారు.ఏపీఈపీడీసీఎల్ పరీక్ష సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా కల్పించాలని ఆదేశించారు. చీఫ్ సూపరింటెండెంట్లు, లైజాన్ అధికారులు పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ, ప్రశ్నాపత్రాలు OMR షీట్ల సురక్షిత సేకరణ, పంపిణీ బాధ్యతలు నిర్వర్తించాలని సూచించారు. అలాగే APPSC అధికారులకు వసతి సౌకర్యాలు కల్పించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా చూడాలని, ఆదేశాల అమలులో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరీక్షల నిర్వహణకు సంబంధించిన సమన్వయ బాధ్యతలను జిల్లా రెవెన్యూ అధికారి నిర్వహిస్తారని తెలిపారు.

**–తేదీలు వారిగా హాజరయ్యే అభ్యర్థుల వివరాలు :**

27.01.2026 (మంగళవారం) ఉదయం సెషన్‌కు 1261 మంది, మధ్యాహ్నం సెషన్‌కు 24 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. 28.01.2026 (బుధవారం) ఉదయం సెషన్‌కు 30 మంది, మధ్యాహ్నం సెషన్‌కు 487 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నారు. 29.01.2026 (గురువారం) ఉదయం సెషన్‌కు 247 మంది అభ్యర్థులు హాజరుకానుండగా, ఆ రోజున మధ్యాహ్నం పరీక్షలు లేవు. 30.01.2026 (శుక్రవారం) ఉదయం సెషన్‌కు 768 మంది, మధ్యాహ్నం సెషన్‌కు 247 మంది అభ్యర్థులు రాత పరీక్షలకు హాజరుకానున్నారు.

ఈ సమన్వయ శాఖల సమావేశంలో అదనపు ఎస్పీ ఎల్‌చెంచురెడ్డి,ఏఆర్ డీఎస్పీ రవికుమార్, ఏపీపీఎస్సీ అధికారులు, రెవెన్యూ, పోలీసు, పోస్టల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ముగ్గురు హెడ్ కానిస్టేబుళ్లకు ఏఎస్‌ఐలుగా పదోన్నతి




**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పోలీస్ శాఖ విడుదల చేసిన పదోన్నతలలో, ఏలూరు రేంజ్ పరిధిలోని, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రాతిపదికన హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న వారికి అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్‌గా పదోన్నతులు లభించాయని పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాస్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. పిఠాపురం సర్కిల్లో పనిచేస్తున్న ఐజి శంకరరావు (ఏఎస్ఐ 137), విఆర్ఎం పట్నాయక్ (ఏఎస్ఐ 1955), ఆర్ వివియుబిటి శ్రీనివాసరావు (ఏఎస్ఐ 2121) ముగ్గురికి అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్‌గా పదోన్నతి రావడం జరిగిందన్నారు. ఏఎస్ఐలుగా పదోన్నతి పొందిన వారికి ఉన్నతాధికారుల ఉత్తర్వుల ప్రకారం అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ ర్యాంక్ బ్యాడ్జెస్ అందజేసి వారికి అభినందనలు తెలియజేయడం జరిగిందన్నారు.

# పర్యాటక కేంద్రంగా ఆత్రేయపురం లాకులు అభివృద్ధి




– పరిశీలించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** ఆత్రేయపురం లాకులను పర్యాటక కేంద్రంగా రూపుదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని లాకుల వద్ద టూరిజం అభివృద్ధికి ఉన్న ప్రతీ అంశాన్ని పరిశీలిస్తున్నట్లు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.

శనివారం ఆయన లాకుల వద్ద పర్యటించారు. లాకుల వద్ద ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఫుడ్ ఫెస్టివల్ అనంతరం పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. ఆత్రేయపురం ఉత్సవం సందర్భంగా లాకుల వద్ద ఏర్పాటు చేసిన ఫుడ్ పెస్టివల్ టూరిస్టులను ఆకర్షించిందన్నారు. మామూలు రోజుల్లో సైతం ఇక్కడకు పర్యాటకులు కుటుంబ సమేతంగా వచ్చి ఆహ్లాదకరంగా ఉన్న ఇక్కడి ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాది ంచేందుకు తగిన చర్యలు తీసుకునేలా టూరిజం అభివృద్ధికి చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై దృష్టి సారించామ న్నారు. ఆత్రేయపురం ఉత్సవం పేరిటనిర్వహించిన కార్యక్రమాలతో మంచి పేరు వచ్చిందని, దానిని ప్రతి సంవత్సరం ముందుకు తీసుకువెళ్లేలా చర్యలు తీసుకుంటామన్నారు.

ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కూసంపూడి రామకృష్ణంరాజు,ముల్లపూడి భాస్కరరావు, జజ్జవరపు హరిబాబు, కూసంపూడి రమేష్ రాజు, పాలంగి రవిచంద్ర, చిటికెన సత్య నారాయణ, ఇరిగేషన్ ఏఈ సాయి మాధవ్ ఉన్నారు.

# నేడు సామర్లకోటలో రాష్ట్ర స్థాయి ఎడ్ల పరుగు ప్రదర్శన పోటీలు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** శ్రీ కుమార రామ భీమేశ్వర రాష్ట్రస్థాయి ఎడ్ల పరుగు ప్రదర్శన పోటీలు సామర్లకోట ఉండూరు రైల్వే గేటు, ఎన్.ఎఫ్.సి.ఎల్ రోడ్డులో ఆదివారం ఉదయం 7:30 గంటల నుండి నిర్వహించడం జరుగుతుందని రైతు సంఘం నాయకులు కంటే జగదీష్ మోహన్ (బాబు) పేర్కొన్నారు. ఈ పోటీలు యార్లగడ్డ వెంకట సుబ్బారావు మోమిరియల్ జ్ఞాపకార్థం దేవి ఫిషరీస్ వారి సౌజన్యతో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు సీనియర్స్,జూనియర్స్ విభాగంలో సుమారు 45 ఎడ్ల జతలు పోటీల్లో పాల్గొనడం జరుగుతుందని, సీనియర్స్ విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను, జూనియర్స్ విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థి, పంచమి నగదు బహుమతులను, షీల్డ్ లను అందజేస్తామన్నారు. దేశవాళీ ఎడ్ల జతలకు సంబంధించి అందాల పోటీలను నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేయనున్నట్లు ఈ సందర్భంగా జగదీష్ మోహన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వల్లూరి దొరబాబు, రైతు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హుస్సేపురం గ్రామంలో ఉచిత గ్యాస్ కనెక్షన్లు పంపిణి



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** హుస్సేపురం గ్రామంలో ఉచిత గ్యాస్ కనెక్షన్‌కు ఎంపిక అయిన లబ్ధిదారులకు శనివారం గౌరవ నిమ్మకాయల చినరాజప్ప తనయుడు నిమ్మకాయల రంగానాగ్ చేతుల మీదుగా ఉచిత గ్యాస్ కనెక్షన్ పంపిణీ చేయడం జరిగినది. అదేవిధంగా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ రథం నుంచి ప్లాస్టిక్ మరియు ఇతర వ్యర్థ పదార్థాలను ఇచ్చి తనకు కావలసిన నిత్యవసర వస్తువులను ఏ విధంగా తీసుకోవాలో మహిళలకు నిమ్మకాయల రంగనాగ్ తెలిపినారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షులు చల్లా బుజ్జి తదితరులు పాల్గొన్నారు

# 27న మధ్వ నవమి వేడుకలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఉత్తరాది మఠాధిపతులు సత్యాత్మ తీర్థ స్వామీజీ ఆశీస్సులతో కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 27(మంగళవారం) "శ్రీ మధ్వ నవమి" సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మధ్వసభ కమిటీ అధ్యక్షులు, ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ కోపల్లె శేషగిరిరావు కార్యదర్శి రాచూరి శేషగిరిరావు సంయుక్తంగా విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. శ్రీమద్వాచార్యులు బదిరికాశ్రమ ప్రవేశ సందర్భంగా ఆ పర్వదినాన్ని స్మరించుకుంటూ మధ్వ నవమి కార్యక్రమాన్ని అందరు సహకారంతో నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఆరోజు ఉదయం ఉ.7.గం.లకు చోల్లంగి శ్రీ ఆంజనేయ స్వామి గుడి ప్రాంగణంలో ఉన్న శ్రీ మధ్వాచార్యులవారి విగ్రహానికి ప్రత్యేక అభిషేకాలు, పుష్పాలంకరణ జరుగుతుందన్నారు. అనంతరం ఉ. 9. లకు కాకినాడ రామారావుపేటలో మధ్వసభ భవనము నుండి పురవీధులలో సర్వమూలగ్రంథములతో మధ్వాచార్యులు విగ్రహం ఊరేగింపు జరుగుతుందన్నారు. అనంతరం మధ్వాచార్యుల వారి విగ్రహమునకు మధు అభిషేకం, శ్రీ సుమధ్వవిజయ గ్రంధపారాయణం, ప్రవచనములు జరుగుతుందన్నారు. అనంతరం మ.12 గంటలకు అలంకార బ్రహ్మణ సేవ, తీర్థప్రసాదాలు వితరణ జరుగుతుందనిమాధ్వులందరూ పాల్గొని గురువుల అనుగ్రహాన్ని పొందాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.ఇతర సేవా కార్యక్రమాల వివరాలు వాట్సాప్ గ్రూపులో పొందుపరచడం జరిగిందన్నారు. ఇతర వివరాలకు కమిటీ కోశాధికారి వేముగంటి నరసింహారావు 9704253893 లో సంప్రదించాలని కోరారు.